హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు**:
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.
* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో "బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 5: యెహోషువ, సమూయేలును గూర్చిన పరిచయము . . . . . . . . . . . . . . . 1
2. జ్ఞాపక సూచకమైన రాళ్ళు . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 3

## అధ్యాయము 1: Series 5: యెహోషువ, సమూయేలును గూర్చిన పరిచయము

ఈ భాగము దాదాపు ఆరు వందల సంవత్సరముల కాలాన్ని గురించి వ్రాయబడింది. ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశమైన కనాను లో ప్రవేశించిన క్రీస్తు పూర్వము 1400 నుండి సమూయేలు న్యాయాధిపతిగా నియమించబడిన క్రీ.పూ. 1100 వరకు ఈ పాఠాలలో వివరించబడింది.

మొదటి భాగములో యెహోషువ కనాను దేశమును స్వాధీనం చేసుకున్న విషయాలు వ్రాయబడ్డాయి. యెహోషువ ఐగుప్తు చెరలో జన్మించాడు. మోషేకు పరిచారకుడుగా శిక్షణ పొందాడు. ఇశ్రాయేలీయులను వాగ్దాన భూమికి నడిపిస్తున్న మోషేకు వారసుడిగా దేవుడు యెహోషువను నియమించాడు.

యెహోషువ క్రీస్తుకు మాదిరిగా ఉన్నాడు. గ్రీకు భాషలో యేసు అనే పేరుకు రక్షకుడు అని అర్థము. యెహోషువ అనే పేరుకు కూడా అదే అర్థం ఉంది. యెహోషువ ప్రభువును కుటుంబంతో కలిసి సేవించాలని నిర్ణయించుకున్నాడు. చివరి వరకు ప్రభువు పట్ల విశ్వాసము, నమ్మకము, ధైర్యంతో జీవించాడు. విశ్వాసముతో కనాను దేశమును జయించి దేవుని ప్రజలను వాగ్దాన భూమికి నడిపించాడు. రాహాబు కిటికీ ద్వారమునకు కట్టిన ఎర్రని దారము ఆమెను ఆమె కుటుంబాన్ని రక్షించినట్లు యేసు ప్రభువు రక్తము మానవజాతిని వారి పాపములనుండి రక్షించగలదు . యెహోషువ చనిపోవడానికి ముందు ప్రభువును వెంబడించకపోతే కలిగే పరిణామాలు గురించి వారికి వివరించాడు.

దాదాపు 350 సంవత్సరముల పాటు నడిపించిన న్యాయాధిపతులను గురించి తరువాత భాగములో వ్రాయబడింది. న్యాయాధిపతి అంటే విమోచించు వాడు లేదా రక్షించువాడు అని అర్థము. న్యాయాధిపతులు తమ ప్రజలను రక్షించే వారు గనుక క్రీస్తుకు గుర్తుగా ఉన్నారు. సమూయేలు ఇశ్రాయేలీయుల చివరి న్యాయాధిపతి. సమూయేలు ఇశ్రాయేలీయులకు యాజకుడు,ప్రవక్తగా కూడా ఉన్నాడు.

యెహోషువ, మిగిలిన నాయకులు మరణించిన తర్వాత ఇశ్రాయేలీయులు దేవుని విషయములలో వెనుకబడి పోవడం మొదలైంది. వారు తమకు ఇష్టం వచ్చినట్లు జీవించటం మొదలు పెట్టారు అని బైబిల్ గ్రంథం చెబుతుంది. వారు ప్రభువును నిర్లక్ష్య పెట్టి, తాము నివసించే ప్రాంతపు జనుల దేవతలను ఆరాధించటం మొదలు పెట్టారు.ప్రభువు వారి చర్యల వలన కోపముతో నిండినవాడై శత్రువులు వారి మీదికి వచ్చునట్లు చేసాడు. వారి శ్రమలలో, కష్టాలలో దుఃఖముతో మొర పెట్టినప్పుడు వారిని రక్షించడానికి దేవుడు న్యాయాధిపతులను పంపించేవాడు. ఆ సమయములో వారు కొన్ని రోజులు దేవునికి ఇష్టమైన వారుగా జీవించేవారు గాని తిరిగి దేవునికి దూరమైపోయేవారు. వారు పాపముతో జీవిస్తున్నప్పటికి, దేవుడు వారిని ఎంతో దయతో కాపాడాడు.

సమూయేలు న్యాయాధిపతిగా ఉన్నప్పుడు తమను పరి పాలించడానికి ఒక రాజు కావాలి అని ఇశ్రాయేలీయులు అడిగారు. అది దేవుని దృష్టికి ఇష్టముగా లేనప్పటికి, వారి కోరికను తీర్చాడు .

ఈ పాఠాలు మనకు ఎన్నో దేవుని ఆజ్ఞలను వివరిస్తాయి. 2,4,9,10 పాఠాలలో దేవుడు ఎటువంటివాడు. అనే విషయాన్ని చూడవచ్చు. ఆయన ఎంత శక్తి మంతుడు అని గ్రహించవచ్చు. దేవుడు ఎంతో దయ కలిగి న్యాయాధిపతుల ద్వారా ఇశ్రాయేలీయులను కాపాడటం 3.4,8-12 పాఠాలలో చూడవచ్చు. ప్రభువు ఎంతో దయను, శక్తిని వారికి కనపరచినప్పటికీ మానవ హృద యాలు ఎంతో తిరుగుబాటు స్వభావంతో నిండి ఉంటాయి అనే విషయాన్ని గమనించవచ్చు. మానవ హృదయం లోని చెడుతనము తుడిచివేయడానికి దేవునికి రక్షకుని పంపించడం ఒకటే మార్గం.

ప్రభువైన యేసుని మనము రక్షకునిగా అంగీకరించినప్పుడు, ఆయన మన హృదయలలో ఉండి పాపము చేయకుండా మనలను ఆపగలడు .

మనము ఈ సత్యాలను ధ్యానించి విశ్వసించి పిల్లలకు బోధించినప్పుడు వారి హృదయాలను దేవుడు తప్పక మారుస్తా-డు. దేవుడు యెహోషువ తో- నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము దిగులు పడకుము జడియకుము నీవు నడుచు మార్గమంతటిలో నీ ప్రభువు నీకు తోడై యుండును అని ధైర్యపరిచాడు యెహోషువ 1:9.

# అధ్యాయము 2:   జ్ఞాపక సూచకమైన రాళ్ళు

**యెహోషువ 1:10-18, యెహోషువ 3,4 అధ్యాయాలు**

**ఉద్దేశము**: దేవుడు అద్భుతమైన మహా శక్తిమంతుడు గనుక ఆయన మన యెడల చేసిన కార్యములన్నిటిని గుర్తు చేసుకొని కృతజ్ఞతతో జీవించాలి అని బోధించుట.

**ముఖ్యాంశము**: విజయము వెనుక రహస్యము - మనము మంచి కాలేజీలో చదవాలనుకుంటే దానికి నిర్దేశించబడిన మార్కులను మనము తెచ్చుకోవాలి. సీటు తెచ్చుకోవడానికి అదే రహస్యం. అలా మార్కులు తెచ్చుకో లేకపోతే అక్కడ చదవడం అసాధ్యం. అందుకే వాళ్ళు ఏర్పాటుచేసిన మార్కులు తెచుకొనే లాగున కష్టపడి చదవాలి. వేరే మార్గం లేదు.

**గతవారము**: గత వారము దేవుడు యెహోషువకు ఒక రహస్యం చెప్పాడు. యెహోషువ దేవుని మాటలను వినినయెడల తన మార్గములలో వర్ధిల్లుతాడు అని ప్రభువు చెప్పాడు (యెహోషువ 1:7-9). కష్టపడి చదివి ఎక్కువ మార్కులు తెచ్చుకున్నప్పుడే సీటు పొందగలిగి నట్లు దేవుని మాటల ప్రకారం నడిచినప్పుడే యెహోషువ విజయము సాధించగలడు. యెహోషువ దేవునికి విధేయుడిగా ఉంటూ ఆయన ఆజ్ఞలను అనుసరిస్తూ తన మార్గములలో వర్ధిల్లినట్లు మనము తెలుసుకోవచ్చు.

ఇశ్రాయేలీయులు తమ వాగ్దాన భూమి అయిన కనాను దేశమునకు ప్రయాణం చేస్తున్నారు. వారు 40 సంవత్సరములు అరణ్యములో అటు ఇటు తిరుగుతూ, ఇప్పుడు వాగ్దాన భూమి సమీపమునకు వచ్చారు. మోషే చనిపోగా, యెహోషువ వారి కి క్రొత్త నాయకుడిగా వచ్చాడు ఇశ్రాయేలీయులను కనాను దేశమునకు నడిపించుట అను ముఖ్యమైన పని కోసం దేవుడు యెహోషువను సిద్ధపరచి, శిక్షణ ఇచ్చాడు. ప్రభువు యెహోషువతో " నిన్ను విడువను నిన్ను ఎడబాయను నిబ్బరముగలిగి ధైర్యముగా నుండుము అని ధైర్యపరిచాడు. గొప్ప సమస్య ఎదురైన సమయంలో యెహోషువ దేవుని యందు విశ్వాసము ఉంచినప్పుడు దేవుడు గొప్ప అద్భుత కార్యం జరిగించాడు. ఈ రోజు ఈ విషయాన్ని నేర్చుకొందాము.

**గొప్ప సమస్య**: ఇశ్రాయేలీయులు కనాను దేశములో ప్రవేశించుటకు ముందు వారికి గొప్ప సమస్య ఎదురైంది ఆ సమస్య ఏమిటో తెలుసా? వారికి, వాగ్దాన దేశమునకు మధ్య యొర్దాను నది అడ్డుగా ఉంది. ఆ నదిని దాటడానికి ఓడలు గాని వంతెన గాని లేదు. వారు ఈదుకుంటూ వెళ్లడం సాధ్యం కాదు వారు బహుజనులై యున్నారు గనుక ఏమి చేయాలో అర్థం కాలేదు. అది కోతకాల సమయము. యొర్దాను ఆ సమయములో ఉధృతంగా దాని గట్లు అన్నిటి మీద పొర్లి పారుతుంది. మరియు ఆ నది చాలా లోతు, వెడల్పు కలిగి ఉన్నది. ఆ నది దాటడం అసాధ్యమైన పని. మనకు అసాధ్యమైనప్పటికి ప్రభువుకు సమస్తము సాధ్యమే. వారు ఏమి చేయవలసినది దేవుడు వారి నాయకుడైన యెహోషువకు వివరించాడు.

**యెహోషువ దేవుని సూచనలను అనుసరించుట**: దేవుని సూచనలను అన్నింటిని యెహోషువ అనుసరించాడు. ఇశ్రాయేలీయుల లోని యాజకులు నిబంధన మందసమును మోసికొని పోవలెను అని దేవుడు యెహోషువ తో చెప్పాడు.ఆ నిబంధన మందసము ఎంతో పరిశుద్ధమైనది. దేవుని చేతి వ్రాతతో పది ఆజ్ఞలు వ్రాయబడిన రాతి పలకలు అందులోనే ఉన్నాయి.

యాజకులైన లేవీయులు మందసమును మోయుచు ముందు నడుచుచుండగా మందసమునకు సమీపముగా కాకుండా ½ కిలోమీటరు దూరములో ప్రజలు వారి వెనుక నడువవలెను అని దేవుడు ఆజ్ఞాపించాడు. ముందుగా యాజకులు యొర్దాను నీటిలో తమ పాదములు నిలిపిన వెంటనే దేవుడు వారి మధ్య తన మహాశక్తిని కనపరుస్తాడు. ఇశ్రాయేలీయులందరి యెదుట దేవుడు తన సార్వభౌమత్వాన్ని చూపించనైయున్నాడు. మోషే ద్వారా ఎన్నో ఆశ్చర్య క్రియలు జరిగించిన దేవుడు ఇప్పుడు ఇశ్రాయేలీయుల కన్నులయెదుట యెహోషువను గొప్ప చేయుటకు మొదలుపెట్టాడు(7వ). జీవము గల దేవుడు ఇశ్రాయేలీయుల మధ్య ఉన్న విషయము, తమ శత్రువులను జయించి కనాను దేశము లోనికి వారిని నడిపించనై యున్న విషయము ప్రజలు గ్రహించునట్లు ఆయన అద్భుతాన్ని జరిగించాడు.

**యొర్దాను ప్రవాహము ఆగిపోవుట**: మరుసటి దినము ఉదయము ఇశ్రాయేలీయులందరు లేచి యాజకులు ముందు నడువగా వారిని వెంబడించారు. యాజకుల కాళ్ళు యొర్దాను నీటికి తగిలిన వెంటనే గొప్ప అద్భుతం జరిగింది. యొర్దాను నీరు ప్రవహించుట ఆగిపోయింది. ప్రపంచమును నిర్మించిన దేవుడు యొ ర్దాను నది నీటిని ప్రవహించకుండా ఆపివేయలేడా? యొర్దాను నది నీరు గోడవలె పైకి నిలిచి పోయాయి. ఆ విధముగా దాదాపు 50 కి. మీ. దూరములో ఆదామను పురమునకు సమీపములో ఆగిపోయాయి. నిబంధన మందసమును మోయు యాజకులు యోర్దాను నది మధ్యలో నిలుచుండగా ఇశ్రాయేలీయులు ఆరిన నేల పైన నడిచినట్లు గా నడిచి వెళ్ళిపోయారు. జరిగిన దానిని చూచి ఇశ్రాయేలీయులు ఎంతగానో ఆశ్చర్య పడి ఉంటారు. వారందరూ ఆ నది దాటడానికి చాలా సమయం పట్టి ఉండవచ్చు. దరికి చేరగానే ఇశ్రాయేలీయులు ఎంతో సంతోషించి ఉంటారు. వాగ్దాన దేశములోనికి ప్రవేశించగలిగి నందుకు దేవునికి కృతజ్ఞతలు చెల్లించి ఉండవచ్చు. ఐగుప్తు నుండి బయలుదేరిన 40 సంవత్సరముల తరువాత దేవుడు వాగ్దానము చేసిన కనాను దేశములోనికి వారు ప్రవేశించగలిగారు. దేవుడు తమ ఎదుట ఎర్ర సముద్రమును 40 సంవత్సరముల క్రిందట రెండు పాయలుగా చేసి దాటించాడు. ఇప్పుడు యొర్దాను నది నీటిని నిలిపివేసి కనాను దేశము లోకి నడిపించాడు. యెహోషువ నాయకత్వంలో ఇశ్రాయేలీయులు తమ శత్రువులను ఓడించి ఏ విధముగా కనాను దేశము స్వాధీనపరుచుకున్నారో తరువాత తెలుసుకుందాము.

**జ్ఞాపక సూచనగా స్తంభము నిలుపుట**: ప్రభువు యెహోషువ తో రెండు స్తంభములను నిలుపుమని ఆజ్ఞ ఇచ్చాడు. ఇశ్రాయేలీయుల పండ్రెండు గోత్రముల లెక్క ప్రకారము 12 రాళ్లు యాజకుల కాళ్లు నిలిచిన యొర్దాను నది నడుమ నుండి తెచ్చి నిలిపారు. యొర్దాను నదిలో నుండి మరొక 12 రాళ్లను ఇశ్రాయేలీయులలో 12 మంది ఒక్కొక్క రాతిని తన భుజము మీద పెట్టుకుని తీసుకొని రావలెను అని ఆజ్ఞాపించాడు. యాజకులు యోర్దాను నది నుండి పైకి వచ్చిన వెంటనే నీళ్లు

వాటి చోటికి ఎప్పటివలె పొర్లి ప్రవహించుట మొదలుపెట్టాయి. మరి పండ్రెండు రాళ్లు రాత్రి వారు బస చేసి నిద్రించిన చోట స్తంభము వలె నిలవబెట్టారు. దేవుడు మాత్రమే యొర్దాను నీటిని ఆపగలవాడు తిరిగి ప్రవహింప చేయగలవాడు. యాజకులు నిలిచిన చోట రాళ్లతో నిలువబెట్టిన స్తంభము నీరు ప్రవహించగానే కనిపించలేదు. ఆ నది నీరు ఎంతో లోతైనది. ఇశ్రాయేలీయులు అది చూచి దేవుని గొప్పతనమును ఎంతో స్తుతించారు.

మిగిలిన రాళ్లతో నిలువబెట్టిన స్తంభము జ్ఞాపక సూచనగా మిగిలిపోయింది. అక్కడ స్తంభమును నిలుపుమని దేవుడు ఇశ్రాయేలీయులకు ఎందుకు చెప్పి ఉండవచ్చు? ఇశ్రాయేలీయులు ఆ స్తంభమును చూచినప్పుడు ప్రభువు తమ యెడల చూపిన దయను ప్రేమను గుర్తు చేసుకొనుటకు దేవుడు ఆ రీతిగా వారికి ఆజ్ఞాపించాడు.

**సందేశము**:

ఇశ్రాయేలీయులకు అది ఎంత గొప్ప దినము! వారు ఎండిన నేల మీద నడిచినట్లు గా యొర్దాను నడుమ నడిచి ఆ నదిని దాటారు. చివరకు తమ వాగ్దాన దేశమైన కనాను చేరుకున్నారు. ఆ దేశంలో కూడా ఎన్నో సమస్యలు ఇశ్రాయేలీయులకు ఎదురు కాబోతున్నాయి కానీ తమ దేవుడు సర్వశక్తిమంతుడని, ప్రేమ గలవాడని వారు గ్రహించారు గనుక ఆయన యందు విశ్వాసముంచారు. ఆయన యందు విశ్వాసముంచితే, దేవుడు తమతో కూడా ఉంటాడు అని వారు నమ్మిక ఉంచారు మరియు ప్రభువు యెహోషువకు తోడైయుండుట వారు చూచి అతడు తమ్మును ఆ వాగ్దాన దేశంలో కాపాడుతాడు అని నమ్మారు.

వారు జ్ఞాపక సూచనగా 12 రాళ్లతో నిలువబెట్టిన స్తంభము దేవుడు ఇశ్రాయేలియుల పట్ల చేసిన అద్భుత కార్యాలు వారికి గుర్తు చేస్తుంది. దేవుడు సృష్టికర్త గనుక ఆయనకు అసాధ్యమైనది ఏది లేదు.


**అన్వయింపు**: ఆయన చేసిన అద్భుత కార్యాలను మనము మరువక గుర్తుంచుకోవాలి అని దేవుడు కోరుకుంటున్నాడు. ఇశ్రాయేలీయుల వలె జ్ఞాపకము కొరకు రాళ్లతో మనము స్తంభమును కట్టవలసిన అవసరము లేదు. ఆయన కార్యములను మరచిపోకుండునట్లు మన హృదయాలలో, మనస్సులలో వాటిని భద్రపరుచుకోవాలి. అనారోగ్యంతో ఉండి ప్రభువుకు ప్రారంభించినప్పుడు ఆయన బాగు చేసి ఉండవచ్చు, ప్రాణాలు పోగొట్టుకొన వలసిన ప్రమాదం నుండి ఆయన మనలను కాపాడి ఉండవచ్చు. అటువంటి పరిస్థితుల నుండి కాపాడిన దేవునికి మనము ఎంతగానో కృతజ్ఞతలు చెల్లించాలి. చాలామంది దేవుడు తమకు చేసిన గొప్ప కార్యములను అన్నింటిని డైరీ లో వ్రాసుకుంటుంటారు. అవి

తరువాత చదివినప్పుడు దేవుడు తమకు చేసిన గొప్ప కార్యములను వారు జ్ఞాపక మునకు తెచ్చుకుంటారు. క్రైస్తవులు అందరూ సంవత్సరములో ఒక దినము "కృతజ్ఞతల పండుగ" జరుపుకుంటారు. ఆ దినమున దేవుడు తమకు చేసిన మేలు లన్నింటిని గుర్తు చేసుకుని ఆయనకు కృతజ్ఞతలు చెల్లిస్తారు.

ప్రభువు తమకు చూపిన దయను క్రైస్తవులు మరిచిపోకుండా ఉండడానికి ఒక మార్గం ఉంది. లోకము లోని మానవుల పాపములను క్షమించుటకు ప్రభువు యేసుని ఈ లోకములోనికి పంపి సిలువపై బలిగా అర్పించాడు. ఆ దినము మనము తప్పక గుర్తుంచుకోవాలి. అందుకే క్రైస్తవులు ఆలయములో కలుసుకున్నప్పుడు యేసు శరీరమునకు గుర్తుగా రొట్టెను, రక్తమునకు గుర్తుగా ద్రాక్షారసమును తీసుకుంటారు. అలా చేయుట వలన తమ కొరకు యేసు ప్రభువు సిలువ పై మరణించిన విషయాన్ని గుర్తు చేసుకుంటారు. ప్రభువు చేసిన గొప్ప కార్యాలను బట్టి క్రైస్తవులు ఎంతగానో కృతజ్ఞత కలిగి ఉంటారు. ప్రభువైన యేసు సిలువపై మరణించుట ద్వారా మానవులు తమ పాపములను పోగొట్టుకుని శాంతి సమాధానములతో జీవించగలుగుతారు. క్రైస్తవులు యెల్లప్పుడు దేవుడు చేసిన గొప్ప కార్యాలకు కృతజ్ఞతలు చెల్లించే వారుగా ఉండాలి (కీర్తన 103:2). మీరు ప్రతిరోజు రాత్రి నిద్రించడానికి ముందు దేవునికి కృతజ్ఞతలు చెప్తున్నారా?


**కంఠతవాక్యము**: ప్రభువు దయాళుడు ఆయనకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుడి (కీర్తన 106: 1)


# జ్ఞాపకార్థపు రాళ్లు




ప్రజలు నది దాటిన విషయాన్ని జ్ఞాపకం చేసుకోవడం కోసం రాళ్లను నిలబెట్టమని దేవుడు యెహోషువకు చెప్పాడు. యెహోషువా అధ్యా. 4

# జ్ఞాపకార్థపు రాళ్లు



# పదాలను వెతకండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| య | ఋ | త | క | నా | నీ | యు | లు | య | గి | ల్గా | లు | భి | ఏ | ఘ |
| ఘ | ఆ | ఏ | ర | ఏ | ఆ | శ | ఛ | శ | గి | ర్గా | షీ | యు | లు | ఆ |
| శ | శ | త | భ | త | శ | ఘ | యొ | ర్దా | ను | ఆ | ఘ | ఆ | శ | భి |
| ర | భ | మ | న | ష్షె | ఛ | ఘ | ఏ | హి | అ | మో | రీ | యు | లు | ఆ |
| య | సా | య | పె | రి | జ్జీ | యు | లు | వ్వీ | జ్ఞా | ప | కా | ర్థ | ము | ఋ |
| య | రె | త | లే | గా | దీ | యు | లు | యు | పం | డ్రెం | డు | రా | ళ్లు | ఆ |
| యె | తా | భ | వీ | ఋ | త | ఛ | ఆ | లు | ఛ | తు | మ్మ | క | ట్ట | ఘ |
| బూ | ను | భ | యు | య | య | శ | ఘ | రూ | ప | ఆ | త | ఛ | భ | భ |
| సీ | శ | ఢ | లు | భి | ఆ | ఛ | ఉ | బే | ప | అ | ప | య | త | య |
| యు | య | ఆ | ఛ | త | త | భ | ప్పు | నీ | శ | రా | యె | రి | కో | ఏ |
| లు | హి | త్తీ | యు | లు | ఛ | ఢ | స | యు | భి | బా | ఆ | ఘ | ఢ | త |
| ఋ | త | య | ఋ | ఋ | శ | ఢ | ము | లు | త | ఏ | ఋ | ర | ఆ | ఢ |
| ఛ | ప | ర | భ | భ | భ | భ | ద్ర | ప | ఏ | ఢ | ఏ | య | శ | ఢ |
| భి | త | య | ఏ | య | శ | ఘ | ము | ఆ | ఆ | ఢ | ఢ | శ | ఆ | య |
| ఏ | ఆ | ఘ | ఢ | ఛ | భి | ఘ | ఘ | భ | ఆ | ర | ఛ | ర | భ | ఘ |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. యొర్దాను
2. రూబేనీయులు
3. గాదీయులు
4. మనష్షె
5. లేవీయులు
6. తుమ్మకట్ట
7. కనానీయులు
8. హిత్తీయులు
9. హివ్వీయులు
10. పెరిజ్జీయులు
11. గిర్గాషీయులు
12. అమోరీయులు
13. యెబూసీయులు
14. పండ్రెండురాళ్లు
15. జ్ఞాపకార్థము
16. సారెతాను
17. అరాబా
18. ఉప్పుసముద్రము
19. యెరికో
20. గిల్గాలు